క్లుప్తంగా

మొక్కలు నాటి సంరక్షించాలి



డిచ్‌పల్లి: పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ 'ఏక్ పేడ్ మా కే నామ్' (తల్లి పేరుతో ఒక మొక్క) నాటి సంరక్షించాలని డిచ్‌పల్లి ఎంపీడీవో ఆకుల రవీందర్ పిలుపునిచ్చారు. స్వచ్ఛతా హీ సేవా పక్షోత్సవాల సందర్భంగా నడిపల్లి జీపీ కార్యాలయంలో మంగళవారం ఆయన మొక్క నాటారు. మానవహారం నిర్వహించిన స్వచ్ఛత ప్రతిజ్ఞ నిర్వహించారు. ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకుని జాతీయ జెండా ఆవిష్కరించారు.

జక్రాన్‌పల్లి: మండలంలోని పడకల్ గ్రామంలో మంగళవారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మండల అధికారులు మొక్కలు నాటారు. మండల ప్రత్యేక అధికారి ప్రవీణ్, ఎంపీడీవో సతీష్ కుమార్, జీపీ కార్యదర్శి భరత్ కుమార్, ఏపీవో రవి పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

జక్రాన్‌పల్లి: వరిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని, దీంతో అధిక దిగుబడులు పొందవచ్చని మండల వ్యవసాయ అధికారి దేవిక సూచించారు. మండలంలోని చింతలూరు గ్రామంలో మంగళవారం క్షేత్రస్థాయిలో పంటపొలాలను ఆమె పరిశీలించారు. దేవిక మాట్లాడుతూ.. వరిలో సుడిదోమ, బ్యాక్టీరియా, ఎండాకు తెగులు సోకినట్లు గుర్తించామన్నారు. సుడిదోమ నివారణకు ట్రైఫ్లూ మేజో ఫైరిమ్, ఎండాకు తెగులుకు స్ట్రెప్టోమైసిన్, అగ్రిమైసిన్ పిచికారీ చేయాలన్నారు. వరిలో యూరియాను మితంగా వాడాలన్నారు. వరి పొట్ట దశలో ఫాటోస్ వాడినట్లయితే తెగుళ్లను తట్టుకోవడమే కాకుండా, గింజల్లో పాలు పోసుకొని బరువు వస్తుందని తెలిపారు. నాగుల శ్రీనివాస్, ఏఈఓ శివప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

ఈరవత్రి అనిల్‌ను కలిసిన నేతలు

నిజామాబాద్‌నాగారం: నగరంలోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్‌ను మంగళవారం పద్మశాలి సంఘం జిల్లా నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. కొండా లక్ష్మణ్ బాపు జయంతి ఉత్సవాలు, పద్మశాలి సంఘం అభివృద్ధి గురించి చర్చించారు. నాయకులు వెన్నెల్‌దాస్ శ్రీనివాస్, పెంటు దత్తాత్రి, కస్తూరి గంగరాజు, లక్కోర రాజేందర్ పాల్గొన్నారు.

తెలంగాణ వీరుల చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలి

నిజామాబాద్ సిటీ: తెలంగాణ సాయుధ పోరాట వీరుల చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్, నగర కార్యదర్శి ఓమయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం జాతీయజెండాను ఆవిష్కరించారు. అనంతరం సీపీఐ నేతలు మాట్లాడుతూ.. సీపీఐ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 11 నుంచి 17 వరకు తెలంగాణ సాయుధ తిరుగుబాటు వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ విముక్తి కోసం అసువులుబాసిన పుచ్చలపల్లి సుందరయ్య,చాకలి ఐలమ్మ,మగ్దుం మొహియుద్దీన్, బద్దం ఎల్లారెడ్డి, రావి నారాయణరెడ్డి వంటి మహనీయుల విగ్రహాలు ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు. నాయకులు దేవేందర్, సాయినాథ్, అమర్, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ క్యాడెట్లకు 108పై అవగాహన

నిజామాబాద్‌నాగారం: నాగరం రాజారాం స్టేడియం మైదానంలో, డైట్ కళాశాల ఆవరణలో ఎన్‌సీసీ క్యాడెట్ల శిక్షణా శిబిరం మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఎన్‌సీసీ క్యాడెట్లకు 108 అందిస్తున్న సేవలను అవగాహన కల్పించారు. ఎన్‌సీసీ 12 బెటాలియన్ కల్నల్ విష్ణు పి నాయర్ పాల్గొన్నారు.

వినాయక ఆలయంలో ప్రత్యేక పూజలు

నిజామాబాద్ రూరల్: నగరంలోని గాయత్రినగర్ సిద్ధివినాయక స్వామి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు ముగింపు సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.యజ్ఞం చేసి స్వామి ఉత్సవ విగ్రహాల ఉద్వాసన జరిపారు.భక్తులకుఅన్నప్రసాదంఅందజేశారు.

ముమ్మాటికీ విద్రోహ దినమే

సిరికొండ/డిచ్‌పల్లి/నిజామాబాద్ సిటీ: తెలంగాణ ప్రజలకు సెప్టెంబర్ 17 విద్రోహ దినమే అని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ నాయకులు, అఖిల భారత రైతుకూలీ సంఘం నాయకులు పేర్కొన్నారు. ఈమేరకు మంగళవారం జిల్లా కేంద్రంతోపాటు సిరికొండ, డిచ్‌పల్లిలో ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ.. జాతీయ ఉద్యమంలో ఎలాంటి పాత్రలేని బీజేపీ, ఆర్ఎస్ఎస్ శక్తులు విమోచనం అంటూ తప్పుడు ప్రచారం చేస్తూ చరిత్రను వక్రీకరిస్తున్నారని మండిపడ్డారు. కమ్యూనిస్టు సాయుధ పోరాటం ద్వారా నిజాం రజాకార్లు ఓటమి దశలో ఉన్న సమయంలో భారత సైన్యం తెలంగాణాపై మిలిటరీ యాక్షన్ జరిపిందన్నారు. అనంతరం పటేల్ సైన్యం తెలంగాణాలో కమ్యూనిస్టులను వేటాడిందన్నారు. నాయకులు ప్రభాకర్, సాయాగౌడ్, వేల్పూరు భూమయ్య తదితరులు పాల్గొన్నారు.







నగరంలోని వినాయకనగర్ గణపతుల బావిలో విగ్రహాలను నిమజ్జనం చేస్తున్న భక్తులు.. నిమజ్జనానికి విగ్రహాలను తీసుకువస్తున్న భక్తజనం



జక్రాన్‌పల్లిలో వినాయకుడి శోభాయాత్రలో నృత్యాలు చేస్తున్న యువకులు

గణపయ్యా.. వెళ్లిరావయ్యా..

గణపతి బప్ప మోరియా.. జైబోలో గణేశ్ మహరాజ్‌కీ జై అంటూ నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాలోని అన్ని మండలాలు, గ్రామాలు మార్మోగాయి. నవరాత్రులు పూజలు అందుకున్న వినాయకుడికి నిమజ్జనం కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. నగరంతోపాటు పలు మండలాలు, గ్రామాల్లో మంగళవారం నిమజ్జన శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. శోభాయాత్రలో యువకులు నృత్యాలు, మహిళల కోలాటం, భజనలు ఆకట్టుకున్నాయి. అంతకు ముందు భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గణపయ్యా.. వెళ్లిరావయ్యా అంటూ స్థానికంగా ఉన్న చెరువులు, బావులలో విగ్రహాలను నిమజ్జనం చేశారు. ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా చెరువులు, బావుల వద్ద అధికారులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

-సాక్షి నెట్‌వర్క్



నగరంలోని వినాయకుల బావి వద్ద నగర వాసుల సందడి



జక్రాన్‌పల్లిలో నృత్యాలు చేస్తున్న యువకులు



డిచ్‌పల్లి మండలంలో..



నగరంలో అన్నదానం నిర్వహిస్తున్న ముస్లింలు



నగరంలో వినాయకుడిని నిమజ్జనానికి తీసుకువస్తున్న మహిళలు







గణపతుల బావి వద్దకు వినాయకుల విగ్రహాలను కార్లలో తీసుకువస్తున్న నగరవాసులు



గణపతుల బావిలో నిమజ్జనం చేస్తున్న భక్తులు



చిన్ని వినాయకులను నిమజ్జనానికి తీసుకువస్తున్న చిన్నారులు, మహిళలు



ధర్మారం గ్రామంలో నృత్యం చేస్తున్న ప్రజలు

రెపరెపలాడిన త్రివర్ణ పతాకం



నగర మున్సిపల్ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న మేయర్ నీతూకిరణ్, అధికారులు

సాక్షి నెట్‌వర్క్: నిజాం రజాకర్ల నుంచి తెలంగాణకు విముక్తి కలిగిన సందర్భంగా మంగళవారం నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లోన్ని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17ను ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహించారు. ఈసందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలు, కాంగ్రెస్ కార్యాలయాల్లో అధికారులు, నాయకులు ప్రజాప్రతినిధులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కాంగ్రెస్ శ్రేణులు సైతం పార్టీ కార్యాలయాల్లో జెండాలను ఆవిష్కరించారు. అలాగే బీజేపీ నేతలు తెలంగాణ విమోచన దినోత్సవంగా పేర్కొంటూ.. జాతీయ జెండాలను ఆవిష్కరించారు.



నగరంలోని జెడ్పీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు



నగరంలోని సీపీ కార్యాలయంలో..



టీఎన్జీవోస్ భవన్‌లో..



డీసీసీబీ కార్యాలయంలో..



ఐడీసీఎంఎస్ కార్యాలయంలో..



బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



తెయూ క్యాంపస్‌లో..



డిచ్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో..



సిరికొండ మండల పరిషత్ కార్యాలయంలో..



ధర్పల్లి మండల పరిషత్ కార్యాలయంలో...



నగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..



నల్లవెల్లి గ్రామంలో..



జక్రాన్‌పల్లి మండలంలో..



నగరంలో జాతీయ జెండాకు ఎగురవేస్తున్న బీజేపీ నేతలు



గన్నారంలో బీజేపీ ఆధ్వర్యంలో..

ఢిల్లీ పెద్దల మెప్పు కోసమే రాజీవ్ విగ్రహం



డిచ్‌పల్లి: ఢిల్లీ పెద్దల మెప్పు కోసమే సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ సచివాలయం వద్ద రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేశారని మాజీ ఎమ్మెల్సీ వీ.గంగాధర్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్‌మోహన్ విమర్శించారు. బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం డిచ్‌పల్లిలోని తెలంగాణ తల్లి విగ్రహానికి వారు క్షీరాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. వెంటనే రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని తొలగించి ఆ స్థలంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు సాంబరి మోహన్, శక్కరికొండ కృష్ణ, నల్లవెల్లి సాయిలు, పద్మారావు, ఒడ్డెం నర్సయ్య, గీత, లింగం, మధుకర్‌రావు, అక్బర్, వినోద్, ధీకొండ శ్రీనివాస్, నట్ట బోజన, శ్రీనివాసరావు, వినోద్, సుదాం, మొచ్చె శ్రీనివాస్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	160
		లైవ్	100
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	75,100	వెండి (కిలో)	91,500
22 క్యారెట్స్	69,282		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	40	గాజరుగడ్డ	30	50
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	15	30
బీరకాయ	60	80	దోసకాయ	20	40
దొండకాయ	40	60	ఆలుగడ్డ	30	50
బీర్నీసుకాయ	120	150	గోబిగడ్డ	20	40
కాకరకాయ	50	80	గోబిపువ్వు	30	50
వంకాయ	40	60	బీట్‌రూట్	30	50
పాలకూర	90	140	కరివేపాకు	40	60
మెంతికూర	90	140	చామగడ్డ	40	60
కొత్తిమీర	150	200	గోరుచిక్కుడు	30	50
పుదీనా	70	90	చిక్కుడుకాయ	70	100
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఫిషియన్)

స్క్రీన్-1	సరిపోదా శనివారం - 1.15,7.15 ఉత్సవం(తెలుగు)- 4.20 35 చిన్నకథ(తెలుగు)-10.30
స్క్రీన్-2	భలే ఉన్నాడే -10.30,7.25 మత్తు వదలరా(తెలుగు)-1.30 ఎ.ఆర్.ఎం.3డీ(తెలుగు)-4.20 10.20
స్క్రీన్-3	35 చిన్నకథ - 10.50,1.50,7.30 మత్తు వదలరా-2(తెలుగు)-10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ప్రేమికుడు(తెలుగు)-10.00 మత్తు వదలరా-2-1.30,7.45, 10.45 స్త్రీ(హిందీ)-4.30
స్క్రీన్-2	ఎ.ఆర్.ఎం.3డీ(తెలుగు)-12.15, 7.00 సరిపోదా శనివారం -3.25,10.10
స్క్రీన్-3	భలే ఉన్నాడే(తెలుగు)-10.25,7.30 చిన్నకథ కాదు(తెలుగు)-1.25,10.30 మత్తు వదలరా-2(తెలుగు)-4.30
స్క్రీన్ -4	ఉత్సవం(తెలుగు)-11.00,7.15 తుంబడ్(తెలుగు)-2.00 కళింగ(తెలుగు)-4.40
లలితామహల్	సరిపోదా శనివారం (తెలుగు)
దేవి	మత్తువదలరా-2 (తెలుగు)
నటరాజ్	భలే ఉన్నాడే (తెలుగు)
విజయ్	ఎ.ఆర్.ఎం 3డీ (తెలుగు)

ఘనంగా విశ్వకర్మ జయంతి



నగరంలో విశ్వకర్మ చిత్రపటం వద్ద పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్, బీజేపీ నాయకులు



గడ్కోల్ గ్రామంలో..

నిజామాబాద్ సిటీ: నగరంలోని పాత గంజ్‌లో భారతీయ మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో మంగళవారం విశ్వకర్మ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై, విశ్వకర్మ చిత్రపటం వద్ద పూజలు నిర్వహించారు. ధన్‌పాల్ మాట్లాడుతూ..కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేతివృత్తుల వారికి చేయూతగా విశ్వకర్మ యోజన పథకాన్ని తెచ్చిందన్నారు. సంఘ్ నాయకులు, బీజేపీ నాయకులు, స్వర్ణకారులు పాల్గొన్నారు.

సిరికొండ: మండలంలోని గడ్కోల్ గ్రామంలో విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలో శోభాయాత్ర చేపట్టారు.

ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు



నిజామాబాద్ సిటీ: నగరంలో మంగళవారం ప్రధాని మోదీ జన్మదిన వేడుకలను బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జీజీహెచ్‌లో రోగులకు, గర్భిణులకు అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నదానం, పండ్లు పంపిణీ చేశారు. జిల్లా వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని బీజేపీ శ్రేణులకు సూచించారు. నాయకులు పల్లె గంగారెడ్డి, దినేష్ కులాచారి, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

సిరికొండ: మండలంలోని తూంపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నోటు పుస్తకాలను, పెన్నులను బీజేపీ నాయకులు పంపిణీ చేశారు. నాయకులు రాజు, గంగామురళి, గంగాధర్, రాజేశ్వర్, రాజేందర్, శ్రీను, సాగర్, రవి తదితరులు పాల్గొన్నారు.